మానవత్వం చాటిన మంత్రి జూపల్లి

క్షతగాత్రుడితో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, మార్చి 10: జాతీయ రహదారిపై మూర్ఛతో పడిపోయిన వ్యక్తిని మంత్రి జూపల్లి కృష్ణారావు దవాఖానకు తరలించి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం మం త్రి హైదరాబాద్ నుంచి కొల్లాపూర్‌కు వస్తుండ గా షాద్‌నగర్ సమీపంలో జాతీయ రహదారిపై రాయికల్ టోల్‌గేట్ వద్ద మూర్ఛవ్యాధితో ఓ వ్యక్తి కింద పడిపోయాడు. గమనించిన మంత్రి జూపల్లి వాహనాన్ని నిలిపి తన అనుచరులతో కలిసి బాధితుడికి ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్‌కు ఫోన్ చేసి దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా వైద్యులను ఆదేశించారు. దీంతో వాహనదారులు మంత్రిని అభినందించారు.

బీజేపీలో అసమ్మతి సెగ..

ఆకృతి గార్డెన్‌లో సమావేశమైనబీజేపీ నా యకులు

వెల్దండ, మార్చి 10 : వెల్దండ బీజేపీలో అసమ్మతిసెగ భగ్గున రాజుకుంటుంది. మండలానికి చెందిన బీజేపీ తాలూకా నాయకుడు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ మండలానికి చెందిన దాదాపు 150 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఆకృతిగార్డెన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి తమ అసమ్మతిని వెళ్లగక్కారు. పార్టీకోసం కష్టపడే వారిని ఎలాంటి పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. నాల్గేండ్లుగా పార్టీ అధ్యక్షుడిగా పని చేస్తున్న వ్యక్తికి ఎలాంటి సమాచారం లేకుండా కొత్త అధ్యక్షుడిని నియమించడం చెల్లదని, పాత వ్యక్తే అధ్యక్షుడిగా కొనసాగుతాడని తీర్మానించారు. నాయకులు విజేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, యాదగిరి, రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు

గుండాలలో నిత్య అన్నదానంలో పాల్గొన్న భక్తులు

వెల్దండ, మార్చి 10 : మండలంలోని గుండాల గ్రామంలో అంబరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శని, ఆదివారాల్లో భక్తులు సామూహిక వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు కోనేటిలో స్నానాలు ఆచరించి శివపార్వతులను దర్శించుకున్నారు. జియాగూడ కమేళా యాదవ సంఘం అధ్యక్షుడు జంగయ్య యాదవ్, మహేశ్‌లు ఏర్పాటు చేసిన నిత్య అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు , భక్తులు ఉన్నారు.

దైవచింతన అలవర్చుకోవాలి

లింగాల, మార్చి 10: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని సాయిశంకర్ , మనోహర్ అన్నారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక కమిటీ ఆధ్వర్యంలో పద్మన్నపల్లిలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రమాదేవి, సుజాత, స్వప్న పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి పూజలు

బిజినేపల్లి, మార్చి 10: మండలంలోని మంగనూర్ గ్రామంలో వెలిసిన బ్రమరాంభ మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, సత్యం పాల్గొన్నారు.

మైసమ్మను దర్శించుకున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, మార్చి 10: మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవిని ఆదివారం జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో భక్తులు అధికసంఖ్యలో మైసమ్మ అమవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

బల్మూరు, మార్చి10 : మండలంలోని అనంతవరంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదాన్ని గ్రామ కార్యదర్శి రవికుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. గ్రామస్తులు గమనించి అధికారులకు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరుతున్నారు.

ఇంటి నిర్మాణానికి స్టీల్, సిమెంట్ వితరణ

కల్వకుర్తి, మార్చి 10 : మండలంలోని మార్చాలకు చెందిన కృష్ణయ్య ఇం టి నిర్మాణానికి ఉప్పలచారిటబుల్‌ట్రస్ట్ ఆ ధ్వర్యంలో స్టీల్, సిమెంట్ వితరణ ఇచ్చారు. కృష్ణయ్యకు ఇండ్లు లేకపోవడంతో వెంకటేశ్ చేయూత నందించానన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-311806-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నీటికోసం అగచాట్లు

- కులాయిల వద్ద మహిళలు పాట్లు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

నాగర్‌కర్నూల్, మార్చి 10: వేసవి రాకముందే నీటి కష్టాలు ప్రారంభమయ్యాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం చెరువు వద్ద ఎండబెట్లకు వెళ్లే దారిలో కుళాయి వద్ద మహిళలు నీటికోసం ఎగబడ్డారు. ఈ సందర్భంగా వారు వేసవి ప్రారంభంలోని నీటి తిప్పలు మొదలయ్యాయని ప్రభుత్వంపై మండిపడుతున్నారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో రోజు తప్పించి రోజు నీటిని వదిలేవారన్నారు. గ్రామంలో వారం రోజులుగా నీటిని వదలడం లేదన్నారు. వాటర్‌మెన్‌కు ఫోన్ చేస్తే స్పందించడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటి సమస్య లేకుండా ఉండేదికాదని, ఇటీవలే నీటి సమస్య ఎక్కువైందంటున్నారు. చెంతనే చెరువు ఉన్నా మంచినీటికోసం అష్టకష్టాలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ముస్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేసరి సముద్రం అలుగు వద్ద కుళాయి నీటికోసంఎగ బడినమ హిళలు

సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషి

నాగర్‌కర్నూల్‌లో సావిత్రీబాయి చిత్రపటానికిని వాళులర్పిస్తున్నకేవీ పీఎస్‌నా యకులు

కొల్లాపూర్‌లో సావిత్రీబాయి పూలే చిత్ర పటానికిని వాళులర్పింస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 10 : సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న అన్నారు. సావిత్రీబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరిక సమాజానికి అక్షర దివిటీ అందించిన సామాజిక విప్లవ మూర్తి సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ప్రణయ్, నర్సింహ, రాఘవ, కృష్ణయ్య, చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో...

కొల్లాపూర్, మార్చి 10: భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేవీపీఎస్ మండల ప్రధానకార్యదర్శి బత్తినిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి వర్ధంతి నిర్వహించారు. ఈసదర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, నాయకులు గోవర్ధన్, జ్ఞానేందర్, ఆదిరాజు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, మార్చి 10: మండలంలోని బాడుగదిన్నె సావిత్రీబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో వచ్చే నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు బైరపోగు బాలపీరు, బైరపోగు కృష్ణ తెలిపారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన వారు మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గత ఏడాది ఏర్పాటు చేసినా నేటికీ ప్రారంభం చేయలేకపోయామన్నారు. అందరి సహకారంతో ఏప్రిల్ 14న ప్రారంభించేందుకు తీర్మానం చేసినట్లు తెలిపారు.

కోడేరులో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాగాలు, హోమాలు.. లోక కల్యాణం కోసమే

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 10 : భగవంతున్ని స్మరిస్తూ నిర్వహించే హోమాలు, యాగాలు లోకకల్యాణం కోసమేనని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మహాలక్ష్మి యాగకమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీకేఆర్ గార్డెన్స్‌లో మూడురోజులపాటు నిర్వహించనున్న మహాలక్ష్మీ యాగం ఆదివారం ప్రారంభమైంది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కశిరెడ్డి హోమాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు భక్తి మార్గమే సాధనమని చెప్పారు. దైనందిక జీవితంలో ఆధ్మాత్మిక కార్యక్రమాలను కూడా ఒక భాగం చేసుకోవాలని సూచించారు.మానసిక ప్రశాంతతోనే శారీరక ఆరోగ్యం సమకూరుతుందని ఆయన పేర్కొన్నారు. మూడు రోజులు పాటు యాగం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్న ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త రమేశ్‌బాబుతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీయా గంలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

పీయూలో ఫిజికల్ ఎడ్యుకేషన్ వర్క్‌షాప్

పాలమూరు, మార్చి 10 : పాలమూరు విశ్వవిద్యాలయంలో 'ఫిజికల్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ సైన్స్–2024 ఇటీవలి పోకడలు' అనే అంశంపై ఆదివా రం వర్క్‌షాప్ నిర్వహించారు. వీసీ ల క్ష్మీకాంత్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజ రై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర విద్యా అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయంలో ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేందుకు క్రీడా మౌ లిక సదుపాయాల ఆధునీకరణను ప్రా రంభించామన్నారు. కార్యక్రమంలో ఇ న్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, ప్రొ. రాజేశ్‌కుమార్, ఐఎఫ్ పీఈఎస్ఎస్ఏ ప్రె సిడెంట్ చైమాన్, పీయూ డీన్ ఫ్యాకల్టీ విద్య, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొ.భక్తియార్, ప్రముఖ నిపుణులు, సీఈవోలు, పీయూ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరుడి సన్నిధిలో ఎమ్మెల్యే, మాజీ ఎంపీ

అచ్చంపేట రూరల్, మార్చి10: శ్రీశైల ఉత్తర ద్వారంగా భాసిల్లుతున్న మండలంలోని ఉమా మహేశ్వరాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, మాజీ ఎంపీ మల్లురవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన చేశారు. అనంతరం రంగాపూర్‌లోని నిరంజన్‌షావలి దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారివెంట, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

హరేకృష్ణ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ

అచ్చంపేటటౌన్, మార్చి 10: పట్టణంలోని ఓం చౌరస్తాలో ఆదివారం హరేకృష్ణ కేంద్రం ఆధ్వర్యంలో బాటసారులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులు మహేశ్వరదాస్ ప్రభు మాట్లాడుతూ నేటి నుంచి ప్రతి ఆదివారం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పట్టణానికి పనులపై వచ్చి ఆకలితో ఉండే వారికి ప్రసాద వితరణ కొంత ఊరట నిస్తుందన్నారు. కార్యక్రమంలో హరేకృష్ణ కేంద్రం సభ్యులు గోవింద్ ప్రభు, కండె బాలరాజు, బాదం రాజశేఖర్, చందు, శ్రీను గౌడ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఉప్పునుంతల, మార్చి 10: మండలంలోని మామిళ్లపల్లిలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్లతో గ్రామ రూపురేఖలు మారనున్నాయన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ఎంపీటీసీ రాంలక్ష్మమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ రాజల్‌రావు పాల్గొన్నారు.

అధిక లాభాలు వచ్చేలా పని చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్నడి పోమేనేజర్‌దే వరాజు

- ఆర్టీసీ డీఎం దేవరాజు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 10 : సంస్థకు అధిక లాభాలు తెచ్చే విధంగా పని చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజు సిబ్బందికి సూచించారు. ఆదివారం డిపోలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతిఉద్యోగి ఇష్టపడి పని చేసి డిపోను రీజియన్, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలుపాలన్నారు. ప్రభుత్వం టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 01.04.2017 నుంచి రావాల్సిన 21 శాతం ఫిట్‌మెంట్‌ను జూన్ వేతనంతో కలిపి ఇస్తామని ప్రకటించిందన్నారు. అలాగే 2013 బాండ్స్ అమౌంట్, ఏరియర్స్ చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాల సరస్వతి, బాల్‌రెడ్డి, డిపో హెడ్ గార్డ్ రామకృష్ణ, వీఎస్ నారాయణ, ఏడీసీలు పరశురాం, జలీల్, స్వరాజ్యలక్ష్మి, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ పునరుద్ధరణ

కోడేరు, మార్చి 10: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.అబ్దుల్‌కరీం ఆదివారం పునరుద్ధరించారు. మాజీ సర్పంచ్ కవిత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మూతపడింది.కార్యక్రమంలో జగదీశ్వర్ రావు, సురేందర్‌రెడ్డి, నాగశేషయ్య, నిరంజన్, కురుమయ్య పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

కొల్లాపూర్, మార్చి 10: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు కట్టా శ్రీనువాసులు ఆదివారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని పట్టణంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అండదండలతో పేదలకు తన వంతు సాయం చేస్తానన్నారు. ఈసందర్భంగా శ్రీనువాసులను సురేందర్ రావు, మాదిగదండోరా జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ అభినందించారు.

బోల్తా పడిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్

- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

కోడేరు, మార్చి 10: సీసీ రోడ్డు నిర్మాణానికి నీటిని తీసుకెళ్తున్న గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్‌తో సహా బోల్తాపడిన ఘటన మండలంలోని ఠాకూర్‌తండా సమీపంలో ఆదివారం చోటుచేసుకున్నది. తండావాసుల కథనం ప్రకారం మండలంలోని ఎర్రన్న బాయితండాలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అవసరమైన నీటిని మాజీ సర్పంచ్ లచ్చిరామ్‌నాయక్ ఠాకూర్‌తండా పంచాయతీ ట్రాక్టర్, ట్యాంకర్‌ద్వారా తీసుకెళ్తుండగా అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న లచ్చిరామ్‌నాయక్‌కు గాయాలు కాగా దవాఖానకు తరలించారు. బోల్తాపడ్డ ట్రాక్టర్, ట్యాంకర్‌ను జేసీబీ సాయంతో తీస్తుండగా కొంత భాగం విరిగి పడినట్లు తండావాసులు తెలిపారు. కాగా సీసీ పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్, ట్యాంకర్‌ను తీసుకెళ్లడానికి గ్రామ ప్రత్యేకాధికారి లక్ష్మి దృష్టికి తేగా దీనిపై తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. పంచాయతీ కార్యదర్శి శిల్పకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

బోల్తా పడిన గ్రామపంచాయతీట్రాక్టర్

నేటి ప్రజావాణి రద్దు

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మార్చి 10: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం కలెక్టరేట్‌కు రావొద్దని, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

విజయవంతమైన వైద్యశిబిరం

కల్వకుర్తి రూరల్, మార్చి 10 : పట్టణంలోని షిరిడీసాయి సత్యసాయి ప్రశాంతి సన్నిధిలో ఆదివారం సత్యసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఆయా గ్రామాలకు చెందిన 436 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

కోడ్‌ను పట్టించుకోవడం లేదు

బల్మూరు, మార్చి 10: ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అధికార పార్టీ నాయకులు పట్టించుకోకుండా గ్రామల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తున్నారని బీఆర్ఎస్ మండల నాయకులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం సీసీ రోడ్ల పనులు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులను కోడ్ ముగిసే వరకు నిలిపి వేయాలని కోరారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కోడేరు, మార్చి 10: మండల కేంద్రంలోని ఊరగుట్ట కాలనీకి చెందిన బుజమోని వెంకటస్వామి (45) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల కథనం ప్రకారం బుజమోని వెంకటస్వామి ప్రతిరోజు మద్యం తాగి కుటుంబీకులతో తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో రెండు రోజుల కిందట భార్య సాయిలీలను కొట్టడంతో ఆమెతల్లిగారి ఊరికి వెళ్లింది. ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెంకటస్వామి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులున్నారు. ఘటనపై ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఉప్పునుంతల, మార్చి 10: మండలంలోని దుందుభి వాగు నుంచి ఆదివారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. సదగోడు గ్రామం నుంచి తిరుమలాపూర్ మీదుగా అచ్చంపేటకు అలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న సదగోడు గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్, తిరుమలాపూర్‌కు చెందిన ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్లపై కేసు నమోదు చేశామన్నారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పల్లెప్రకృతివనంలో కాలిన చెట్లు

తిమ్మాజిపేట, మార్చి 10: మండలంలోని కోడుపర్తి పల్లె ప్రకృతి వనంలోని చెట్లు దగ్ధమయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం చుట్టుపక్కల నుంచి వ్యాపించిన మంటలు ప్రకృతి వనంలోని గడ్డికి తగలడంతో మంటలు చెలరేగి చెట్లు కాలిపోయాయి. కాగా ప్రమాదవశాత్తు జరిగిందా? ఎవరైనా కావాలనే నిప్పు పెట్టారా? అనేది తేలియాల్సి ఉంది. ఈ విషయం ఎంపీడీవో లక్ష్మీదేవి దృష్టికి తీసుకెళ్లగా మం టలు ఎలా వ్యాపించాయనే విషయంపై వి చారణ జరుపుతామన్నారు. కాలిన చెట్ల స్థా నంలో కొత్త మొక్కలు నాటుతామన్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

కోడేరు, మార్చి 10: చేపలవేటకు వెళ్లి ఓయువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని తుర్కదిన్నె డ్యాంలో ఆదివారం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ముత్తిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాముడు (28) మరో ఇద్దరితో కలిసి తుర్కదిన్నె డ్యాంలో చేపల వేటకు వెళ్లారు. నీటిలో ఓ రైతు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటరు తీగలకు మరో తీగను అమర్చి నీటిలో చేపలు చనిపోవడానికి తగిన ఏర్పాట్లు చేశారు. చేపల కోసం నీటిలోకి దిగిన రాముడు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ క్రమంలో గట్టుపై ఉన్న మరో ఇద్దరు అక్కడి నుంచి పారిపోయారు. చుట్ట పక్కల పొలాల వారు గమనించి మృతుడి బంధువులు, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కురుమూర్తి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, మార్చి 10: నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల స్టేజీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. కోడేరు మండలం ఎత్తం గ్రామానికి చెందిన మండ్ల సాంబశివుడు నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ మృతి డాక్టర్లు తెలిపారు.